నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
25 జూన్ 2025
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# ఎయిర్‌ఫోర్స్ క్యాట్-2025

**భారతదేశ రక్షణలో త్రివిధ దళాలు.. వీటిలో ఏ దళానికి ఆ దళ మే ప్రత్యేకం. ముఖ్యంగా ఎయిర్‌ఫోర్స్ అంటే చాలామందికి మరీ క్రేజీ. ఇండియా ఇటీవల కాలంలో నిర్వహించిన సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఈ క్రేజీ మరింతగా పెరిగింది. వాయుసేనలో చేరి దేశసేవ చేయాలనే తపన యువతలో పెరిగింది. ఎయిర్‌ఫోర్స్‌లో కమిషన్డ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఏటా రెండుసార్లు నిర్వహించే ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ (ఏఎఫ్ క్యాట్)-02/2025 నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా .....**

**ఏఎఫ్ క్యాట్**

- ఎయిర్‌ఫోర్స్‌లో ఫ్లయింగ్, గ్రౌండ్ (టెక్నికల్, నాన్ టెక్నికల్) బ్రాంచీల్లో, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ కమిషన్డ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించే పరీక్షే కామన్ అడ్మిషన్ టెస్ట్ (ఏఎఫ్ క్యాట్)
- **పే అలవెన్స్‌లు:** ఫ్లయింగ్ ఆఫీసర్- లెవల్ 10 నెలకు కింద రూ.56,100-177500/- ఇతర అలవెన్సులు ఇస్తారు. ఎంఎస్‌పీ రూ.15,500/-

**మొత్తం ఖాళీలు:** 284

**విభాగాల వారీగా ఖాళీలు:**

- ఫ్లయింగ్- పురుషులు- 1, మహిళలు-2
- గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్)-పురుషులు-123, మహిళలు- 33
- గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్)- పురుషులు- 98, మహిళలు- 27

**బ్రాంచీ:** ఫ్లయింగ్

**ఖాళీలు:** సీడీఎస్ఈ ఖాళీల్లో 10 శాతం పీసీ కింద, ఏఎఫ్ క్యాట్‌లో 10 శాతం ఖాళీలను ఎస్ఎస్‌సీ కింద భర్తీ చేస్తారు.

**ఎవరు అర్హులు?**

**ఫ్లయింగ్ బ్రాంచీ:** ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్) కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. దీనితోపాటు కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత లేదా కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత.

- గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్)- కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణత. సంబంధిత బ్రాంచీలో బీఈ/బీటెక్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్)-కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణత. దీనితో పాటు కనీసం 60 శాతం మార్కులతో మూడేండ్ల లేదా నాలుగేండ్ల డిగ్రీ ఉత్తీర్ణత. అకౌంట్స్ బ్రాంచీకి కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్, బీకాం లేదా సీఏ/సీఎంఏ లేదా సీఎఫ్ఏ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. అదేవిధంగా ఎడ్యుకేషన్, మెటీయోరాలజీ, లా తదితర విభాగాలకు వేర్వేరు అర్హతలు ఉన్నాయి.

**వయస్సు:** ఫ్లయింగ్ బ్రాంచీ ఏఫ్ క్యాట్, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ పోస్టులకు 2026, జూలై 1 నాటికి

- 20- 24 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 2002, జూలై 2 నుంచి 2006, జూలై 1 మధ్య జన్మించి ఉండాలి. కమర్షియల్ పైలట్ లైసెన్స్ ఉన్నవారికి 26 ఏండ్ల వరకు సడలింపు ఉంటుంది.
- గ్రౌండ్ డ్యూటీ పోస్టులకు: 2026, జూలై 1 నాటికి 20- 26 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 2000,
- జూలై 1 నుంచి 2006, జూలై 1 మధ్య జన్మించి ఉండాలి.

**నోట్:** అభ్యర్థులు అవివాహిత పురుష/మహిళా అభ్యర్థులై ఉండాలి.






**పరీక్ష విధానం**

- జనరల్ అవేర్‌నెస్, వెర్బల్ ఎబిలిటీ ఇన్ ఇంగ్లిష్, న్యూమరికల్ ఎబిలిటీ, రీజనింగ్ అండ్ మిలిటరీ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉంటుంది.
- పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు. ఆన్‌లైన్‌లో, ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు
- పరీక్షలో మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. 300 మార్కులకు ఉంటుంది

**నోట్:** స్టేజ్-1, 2 పరీక్షలు, ఇంటర్వ్యూ, కంప్యూటరైజ్డ్ పైలట్ సెలక్షన్ సిస్టమ్ పరీక్ష, మెడికల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా తుది ఎంపిక చేస్తారు.

**శిక్షణ**

- ఆగస్టు 23, 24 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తారు. ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్) బ్రాంచీలకు 62 వారాలు, గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్) బ్రాంచీ వారికి 52 వారాల శిక్షణ ఉంటుంది.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** జూలై 1

**వెబ్‌సైట్:** https://afcat.cdac.in/AFCAT/